వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 5: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 10వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 13 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 5: టీఎస్ ఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ బర్కత్‌పుర బస్సు డిపో, సీసీ షరాఫ్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా గురువారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీ ఈ జీ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బర్కత్‌పుర బస్సు డిపో ఫీడర్ పరిధిలోని బర్కత్‌పుర బస్సు డిపో, రత్నానగర్, బీజేపీ ఆఫీసు, అరవింద్ డిగ్రీ కాలేజ్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సీసీ షరాఫ్ ఫీడర్ పరిధిలోని బుమనగల్లీ, సీసీ షరాఫ్ హస్పిటల్, రాజేంద్రనగర్ కాలనీ, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5: గాంధీనగర్‌లో పార్కుల అభివృద్ధి, సుందరికరణ పనులు వేగవంతం చేయాలని కార్పొరేటర్ పావని అన్నారు. డివిజన్‌లోని పీఆన్‌టీ, అశోక్‌నగర్-2 పార్క తదితరు పార్కులను బుధవారం అధికారులతో సందర్శించారు.

అనారోగ్యానికి గురైనప్పుడు ధైర్యంగా ఉండాలి

లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, ఫిబ్రవరి 5: అనారోగ్యం బారిన పడినప్పుడు ధైర్యంగా ఉండాలని మెరుగైన వైద్యంతో సాధారణ జీవనం గడపాచ్చని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో సనత్‌నగర్, అమీర్‌పేట్ డివిజన్లకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.4లక్షల 20వేల విలువైన ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను (ఎల్‌వోసి) అందజేశారు. సనత్‌నగర్‌కు చెందిన చెంచులక్ష్మి వెన్నెముక సంబంధిత సమస్యతో బాధపడుతుండగా చికిత్స కోసం రూ.2లక్షలు, అలాగే అమీర్‌పేట్‌లోని సుప్రభాత్‌నగర్‌కు చెందిన గోపి గుండె సంబంధిత చికిత్స కోసం రూ.1.10 వేలు, ఎస్ఆర్‌నగర్‌కు చెందిన రాథోడ్ ఉదయ్‌సింగ్, రూ.1.10వేలు ఆర్థిక సహాయం చెక్కులు ఎమ్మెల్యే చొరవతో మంజూరయ్యాయి. ఆర్థిక సహాయం మంజూరు చేయించినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు బాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామరస్యంగా నిర్వాహణన కొనసాగాలి

సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, చర్చి సొసైటీ సభ్యులు కురియన్, ట్రస్టు సభ్యులు ఎఫ్‌సీఎస్ పీటర్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5: ప్రపంచ ప్రఖ్యాత గాంచిన గోల్కొండ చౌరస్తాలోని భక్త్ స్థాపించిన హెబ్రోన్ చర్చి సొసైటీ, ట్రస్ట్ ఇరువురు సమస్యను కోర్టు ద్వారా పరిష్కరించుకోవడం భుభపరిణామమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కొంత కాలంగా చర్చి అడ్మినిస్ట్రేషన్, ఆరాధనకు సంబంధించిన విషయంలో సొసైటీ, ట్రస్ట్ మధ్య సమస్యలను పరిష్కరించుకున్నారు. బుధవారం చర్చిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గోపాల్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్‌సాగర్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ సాల్మన్‌రాజు, కృపాదానం, చర్చి సొసైటీ సభ్యులు కురియన్, పీటరచారి, ట్రస్టు సభ్యులు ఎఫ్‌సీఎస్ పీటర్ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో పేరుగాంచిన చర్చిని మరింత ప్రముఖ్యత పెంచే విధంగా నిర్వహణను కొనసాగించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహణ ఉండాలన్నారు. సమాజంలో క్రైస్తవులకు ఎంతో మంచి పేరు ఉందని, దాన్ని కాపాడాల్సి బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. బ్రదర్ భక్త్‌సింగ్ ఆశాయాలను, కొనసాగిస్తూ ఆచరణలో పెట్టాలని ఈ సందర్భంగా సూచించారు.

ఎస్సీ వర్గీకరణకు ఆమోదం శుభపరిణామం

డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద వేడుకల్లో ఏఎల్ ఆనంద్ మాదిగ, తదితరులు

బొల్లారం, ఫిబ్రవరి 5: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించబోయే లక్ష డప్పులు-వేయి గొంతుల సన్నాహక సమావేశం బుధవారం కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎల్ ఆనంద్ నేతృత్వంలో నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా కంటోన్మెంట్‌లో సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎల్ ఆనంద్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగకు మాదిగ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ వర్గీకరణ చేయాల్సిందేనని ప్రధాన మంత్రికి లేఖను అందజేశారని గుర్తుచేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలంతా వర్గీకరణకు అమోదం తెలుపడం శుభపరిణామనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై అశోక్, రొట్టెల సునీల్, హరిప్రసాద్, సాయి కుమార్, ధన్‌రాజ్, శత్రు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5: శ్రామికుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా లాల్, నీల్ శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్యక్షతన దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారి తపై రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్యఅతిగా హాజరైన జాన్‌వెస్లీ మాట్లాడుతూ అణగారిన వర్గాల శ్రామికుల విశాల ఐక్యత దృక్పథంతో సంఘటిత ఉద్యమం చెపట్టాలన్నారు. భూమి, వనరులు బడ్జెట్‌ను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ బడ్జెట్‌లో దళితులకు ఐదు శాతం నిధులు కేటాయించ లేదని మండిపడ్డారు అంబేద్కర్, రాజ్యాంగం మూలంగానే ప్రధాని కాగలిగానని చెపుతున్న మోదీ, అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నా నోరు మెదపడం లేదని విమర్శించారు. సీపీఎం కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీని డీబీఎఫ్ సన్మానించింది. కార్యక్రమంలో డీబీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్, జేబీ రాజు, జాతీయ అంబేద్కర్ సంస్థ నేత ఎం.నర్సింగరావు, ప్రొఫెసర్ యాదగిరి, టీపీఎస్‌కే ప్రతినిధి రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు వెంకట్రాములు, ప్రసాద్, పద్మ, కేవీపీఎస్ నేత స్కైలాబ్, డీబీఎఫ్ శంకర్, సంజీవ్, కల్పన, రాజేందర్, ఎగొండస్వామి, ఉమ, యాదమ్మ, హైకోర్టు న్యాయవాది దివాకర్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెదాంత్, జాన్ మైఖెల్, గొల్లపల్లి దయానంద్, రాములు పాల్గొన్నారు.

సాంస్కృతిక పునర్జీవ వైతాళికుడు వట్టికోట ఆళ్వారు స్వామి

నగర కేంద్ర గ్రంథాలయంలో నివాళులర్పించిన ప్రముఖులు



నివాళులర్పిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ.ఉపేందర్‌రెడ్డి, తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5: సాంస్కృతిక పునర్జీవనానికి పునాదులు వేసిన వైతాళికుడు వట్టికోట ఆళ్వారు స్వామి అని నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ.ఉపేందర్‌రెడ్డి అన్నారు. చిక్కడపల్లిలోని గ్రంథాలయంలో వట్టికోట ఆళ్వారు స్వామి వర్ధంతి నిర్వహించారు. కార్యదర్శి పి.పద్మజతో కలిసి వట్టికోట చిత్రపటానికి చైర్మన్ పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాహిత్య గట్టికోట అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీసీఎల్ ఇన్‌చార్జి సుబ్బలక్ష్మి, గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది కవిత, మహేశ్వరి, ఉమ, యాదమ్మ, అవినాష్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, టి.రామ్మోహన్‌రావు, సుకేశ్‌కుమార్, కృష్ణరెడ్డి, అశోక్, ముత్యం జంగారెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పార్వతి కల్యాణం

కళాకారులను సత్కరించిన మండలి బుద్ధప్రసాద్, కేవీ రమణచారి

ముషీరాబాద్, ఫిబ్రవరి 5: కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో శృంగేరి శంకర మఠంలో హరికథా మహోత్సవాల్లో భాగంగా బుధవారం పార్వతి కల్యాణ హరికథా గానం పలువురుని విశేషంగా ఆకట్టుకుంది. గద్వాల కాశీవిశ్వనాథ్ (భాగవతార్)చే పార్వతి కల్యాణం అలరించింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొని కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణచారి, జస్టిస్ పి.రజిని, ఆచార్య వెలుదండ నిత్యానందరావు, దాసరి బాలయ్య, మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా వైద్య సేవల శాఖ ఉద్యోగుల నిరసన

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 5: బీమా వైద్య సేవల శాఖను మూసివేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటు ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నామని ఐఎంఎస్, టీఎన్‌జీఓ డైరెక్టరేట్ యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వీరన్న గౌడ్ అన్నారు. టీఎన్‌జీఓ బీమా వైద్యసేవల శాఖ ఉద్యోగులు బుధవారం 9వ రోజు డైరెక్టరేట్ కార్యాలయం వద్ద భోజనవిరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బీమా వైద్య సేవల శాఖను యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

బొల్లారం, ఫిబ్రవరి 5: సీఎం సహాయనిధి పేదలకు ఎంతగానో దోహదపడుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలో తన కార్యాలయంలో న్యూబోయిన్‌పల్లి పెద్దతోకట్టకు చెందిన ఎ.అనసూర్యకు రూ.25వేలు, ఉమానగర్‌కు చెందిన ఎండీ అప్సర్‌కు రూ.16,500, పెన్షన్‌లైన్ బస్తీకి చెందిన రఫీకున్నీసాకు రూ.39వేలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చొరవతో మంజూరైన మొత్తం రూ.80వేల 500 విలువగల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హసీన్‌ఖాన్, మైనార్టీ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు నిధులివ్వండి

కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్‌కుమార్

బొల్లారం, ఫిబ్రవరి 5: తిరుమలగిరి ఆశా ఆఫీసర్స్‌కాలనీ నుంచి అమ్ముగూడ రైల్వే స్టేషన్ వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్‌కు ఆయన కార్యాలయంలో బుధవారం ఏడో వార్డు మాజీ బోర్డు సభ్యుడు శ్యామ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో రూ.కోటి 15లక్షల నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులకు అసౌకర్యం కలుగకుండా నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపాదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నన్న, పెర్మల్, అర్చన, మణి తదితరులు పాల్గొన్నారు.

అటెండెన్స్ లేదని.. పరీక్షలకు దూరం చేయొద్దు

మోటపోతుల రమేశ్‌గౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 5: విద్యార్థులను పరీక్షలకు దూరం చేయడం హేయమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేశ్‌గౌడ్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పీజీ విద్యార్థులకు 75 శాతం హాజరు లేదనే కారణంతో పరీక్ష ఫీజు స్వీకరించకపోవడం దారుణమని అన్నారు. కష్టపడి చదివి, రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించి, ఓయూలో సీటు పొందినవారికి పరీక్షలకు అనుమతించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఓయూలోని సివిల్ సర్వీసెస్ అకాడమీలో కోచింగ్ తీసుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు.. పీజీ పరీక్షలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం చేసేందుకు వర్సిటీ అధికారులు కుట్ర చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. పరీక్ష ఫీజు రెగ్యులర్ కోర్సులకు రూ.2,100, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు రూ.3,100 ఉండడంతో నిరుపేద విద్యార్థులు ఫీజులు కట్టలేక ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పరీక్ష ఫీజులను తక్షణమే తగ్గించి, విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పించాలని కోరారు. 75 శాతం హాజరు నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఓయూ పరిపాలనా భవనం ముట్టడిస్తామని హెచ్చరించారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాల్సిందే

ట్యాంక్ బండ్ అంబేదర్కర్ విగ్రహం వద్ద ధర్నాలో పాల్గొన్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

కవాడిగూడ, ఫిబ్రవరి 5: కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను సవరించేంత వరకూ పోరాడాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కార్పొరేటర్ అనుకూల బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహంవద్ద రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సంయుక్త కిషాన్‌మోర్చా రాష్ట్ర కన్వీనర్ టి.సాగర్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేరాములు, ఏఐటీయూసీ నాయకురాలు ప్రేమ్‌పావని, బీఆర్ఎస్‌కేఈవీ నేత లు రాంబాబు, ఐఎన్‌టీయూసీ నాయకులు నాగన్నగౌడ్, టీయూసీఐ సూర్యం, ఐఎఫ్‌టీ యూ శ్రీనివాస్, యూటీయూసీ భరత్, రైతు సంఘం నేతలు మామిడాల భిక్షపతి, భాస్క ర్ పాల్గొన్నారు. చేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్, జయలక్ష్మి, ఈశ్వరరావు, రమేశ్, పద్మశ్రీ, రైతు సంఘం నేతలు సంధ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ప్రసాద్, పద్మ, చంద్రశేఖర్, నేతలు పాల్గొన్నారు.

రైల్లోంచి జారిపడి వృద్ధుడి మృతి

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 5: రైల్లోంచి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లురూ జిల్లాకు చెందిన మణయ్య (73) రైల్లో నరగానికి మంగళవారం సాయంత్రం చేరుకున్నాడు. చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 9కి చేరుకున్నది. దీంతో మణయ్య దిగే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి ప్లాట్ ఫారం-రైలు మధ్యనలో కింద పడిపోవడంతో నడుముకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అతన్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పద్మశ్రీ రావడం అభినందనీయం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5: ముప్పై ఏండ్ల నుంచి మాదిగల హక్కుల పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం అభినందనీయమని ప్రముఖ రచయిత్రి డాక్టర్ గోగు శ్యామల అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రచయిత్రి జూపాక సుభద్ర అధ్యక్షతన మహిళా మేధావుల సమావేశం జరిగింది. శ్యామల మాట్లాడుతూ మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ జరిగాలన్నారు. సంధ్య, రచయిత్రి కె.సజయ, భూమిక సంపాదకులు కొండవీటి సత్యవతి, అందె గంగా జమున, మెట్ల కిన్నర కళాకారిణి శంకరమ్మ, లక్ష్మిదేవమ్మ పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాల కరపత్రం ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 5: ఈ నెల 9, 10 తేదీల్లో నగరంలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యను కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణను ప్రోత్సహించే నిర్ణయాలు తీసుకుంటోందని ధ్వజమెత్తారు. దేశంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను ధ్వంసం చేసేందుకు తీసుకుంటున్న చర్యలుగా అభివర్ణించారు. సెంట్రల్ వర్సిటీల్లో ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఆ నేపథ్యం ఉన్నవారినే వర్సిటీల్లో నియమిస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పది శాతం నిధులు కేటాయించకుండా, ప్రభుత్వ విద్యారంగాన్ని ఎలా పరిరక్షిస్తారని ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల నిధుల కోత, ఫెలోషిప్ నిలిపివేత, వర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం, వర్సిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. 9, 10 తేదీల్లో హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో నిర్వహించనున్న జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేశ్, నగర అధ్యక్షుడు చైతన్య, ఓయూ అధ్యక్షుడు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య, నాయకులు భగత్, అశ్వన్, మధు, దిలీప్ పాల్గొన్నారు.

క్రీడల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రతిభ

ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పీసీ ఎం.వినయ్‌ను అభినందిస్తున్న ఇన్‌స్పెక్టర్ సైదులు

అమీర్‌పేట్, ఫిబ్రవరి 5: ఇటీవల కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో బాడీ బిల్డింగ్, ఆర్మ్ రెజ్లింగ్ విభాగాల్లో ప్రతిభ చాటిన ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పీసీ ఎం.వినయ్‌ను ఇన్‌స్పెక్టర్ సైదులు అభినందించారు. పోటాపోటీగా సాగిన క్రీడల్లో బాడీ బిల్డింగ్, ఆర్మ్ రెజ్లింగ్ 75 కేజీల విభాగాల్లో వినయ్ అత్యుత్తమ ప్రతిభ చాటి బంగారు, వెండి పతకాలు సాధించారు. బుధవారం ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సహా, స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది వినయ్‌ను అభినందించారు.

బీసీ జనాభాపై సమగ్ర సమాచారం ప్రకటించాలి

బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనలో బీసీ కులాల జనాభా లెక్కలను కులాల వారిగా సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని తెలంగాణ ప్రజల ముందు ఉంచాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బీఎల్పీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన బీసీ కులాల సంఘాల నాయకులు, ప్రతిపక్ష పార్టీలు బీసీ కులాల జనాభా లెక్కల వివరాలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో బీసీ కులాల మేధావులు, బీసీ ప్రజా ప్రతినిధులతోపాటు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలపై నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ గెజిటెడ్ విడుదల చేసేముందు మాదిగ, మాల వాటి ఉప కులాల మేధావులతో ప్రభుత్వం చర్చించాలని అన్నారు.

LOST

My clients Mr. SUNDARAM SUBRAMNAYAM and SMT. PRIYA SUBRAMNAYAM lost Original Registered sale deed bearing document No. 2245 of 2007, dt.31-12-2007, registered at SRO, Secunderabad, in their name pertaining to the immovable property bearing FLAT NO.503, KRISHE GARDENS, HUDA LANE, PATIGADDA, BEGUMPET SECUNDERABAD, and Partition Deed bearing document No. 191 of 2022 registered with SRO, SECUNDERABAD, in the name SUNDARAM SUBRAMNAYAM and his family members, pertaining to house property bearing Plot No.15, H.No.1-8-50/J, Krishna Nagar Colony, P.G.Road, Secunderabad on the way to Xerox centre on main Road, Begumpet from their flat. If any one finds the same, they are requested to hand over the same at below mentioned address or to P.S Begumpet. Further public are hereby warned not to deal with the said document or property thereof in any manner.

Sd/- MOVVA SRINIVAS
ADVOCATE
FLAT NO: 101
MAHALAKSHMI SRI NILAYAM,
HMDA LAYOUT, UPPAL BAGAYAT,
HYDERABAD-500039
Mobile No: 9247429050